# అవసరాలకు సరిపడా నీరు.!

## జలాశయాల్లో తగినంత నీటి నిల్వలు అదనపు జలాల కోసం ఎమర్జెన్సీ పంపిగ్ కు ఏర్పాట్లు ప్రజలు ఆందోళన చెందవద్దు

**తెలంగాణ వీణ, హైదరాబాద్ సిటీబ్యూరో:** ఈ వేసవిలో హైదరాబాద్ మహానగర ప్రజల తాగు నీటి అవసరాలకి సరిపడా నిల్వలు ఉన్నాయని.. అందువల్ల నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని జలమండలి స్పష్టం చేస్తోంది.
ప్రధాన జలాశయాలైన నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో సరిపడా నీరు లేనందున.. నగర వాసులకు తాగునీటి సమస్య తలెత్తుతుందని కొన్ని వార్తా పత్రికలు కథనాలు ప్రచురించాయి. ఈ నేపథ్యంలో జలమండలి ఈ విషయంపై క్లారిటీ ఇస్తుంది. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి.. నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ – 1, 2, 3 ల ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోంది. ఈ లెక్కన నెలకు 1.38 టీఎంసీల నీటిని సరఫరా చేస్తుంది. అయితే ఈ రోజు (తేది: 12.03.2024) నాటికి నాగార్జున సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 138.73 టీఎంసీ, 514.10 అడుగులు ఉంది. గతేడాది ఇదే రోజున 187.07 టీఎంసీలు, 539.40 అడుగుల నీరు ఉంది. ప్రస్తుతం రిజర్వాయర్ లో డెడ్ స్టోరేజీ లెవల్ పైన (510 అడుగుల పైన) 7.06 టీఎంసీల నీటి లభ్యత ఉంది. కాబట్టి.. ఈ వేసవిలో హైదరాబాద్ నగరానికి తాగునీటి కొరత ఉండదు.జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పరిస్థితుల్ని పర్యవేక్షిస్తున్నారు. నగరానికి అవసరమైన 270 ఎంజీడీల నీరు సరఫరా చేయడానికి ఎలాంటి ఆటంకాలు ఉండవు. రానున్న నాలుగు నెలల వరకు అనగా ఈ జులై చివరి నాటికి కావాల్సిన నీరు సరఫరా చేసేందుకు ఎమర్జెన్సీ పంపింగ్ ఏర్పాట్ల పనులు పూర్తి కావస్తున్నాయి. జలాశయంలో నీటి మట్టం 510 అడుగులకు చేరగానే.. ఈ ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా హైదరాబాద్ కు సరిపడా నీటిని సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని జలమండలి తెలిపింది.

## ప్రపంచ సిమ్మింగ్లో గోల్డ్ మెడల్ సాధించిన దళిత క్రైస్తవురాలైనందుకు క్వీన్ విక్టోరియాకు ఒక్క పైసా ఇవ్వని గత ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వాలు దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్





**తెలంగాణ వీణ/ఓయూ:** తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమైన ప్రపంచ స్విమ్మింగ్ పోటీలు సెప్టెంబర్ 23 నుండి అక్టోబర్ 28 వరకు సెర్బియా బెల్ గ్రేడ్ జరిగిన ఓపెన్ వాటర్ వరల్డ్ ఫిన్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 20 23 లో భారతదేశం నుండి మహిళా విభాగంలో గోల్డ్ మెడల్ గ్రహీత క్వీన్ విక్టోరియా దళిత క్రైస్తవురాలైనందుకు గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆమెకు ఒక పైసా గజం స్థలము ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వలేదని కేవలం దళితురాలు అయినందుకే ఈ వివక్షత గత ప్రస్తుత ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ విమర్శించారు మంగళ వారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుండి బాక్సింగ్ పోటీలో విజేత అయిన జరీన్ కు అన్ని రకాలుగా ఆదుకున్న ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం దళితురాలు దళిత క్రైస్తవురాలైనందుకు విక్టోరియా పట్ల వివక్షత చూపించిందని పాలమూరు కు చెందిన ఈ అమ్మాయి అదే పాలమూరుకు చెందిన గత క్రీడా శాఖ మంత్రి కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి మరియు క్రీడా శాఖ మంత్రి అయినా రేవంత్ రెడ్డి ఈ అమ్మాయికి తాగు న్యాయం చేయాలని ఆమెకు రావలసిన ఉద్యోగము డబ్బులు ప్రభుత్వ భూమి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు

# నాళాల పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే..మాధవరం కృష్ణారావు

**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం అల్లాపూర్ మరియు మూసాపేట్ డివిజన్ల లోని రామారావు నగర్, కబీర్ నగర్, బబ్బు గూడా ,రాజీవ్ గాంధీ నగర్ లోని నాళాలను పరిశీలించారు. ప్రధానంగా ఈ నాలాల పునరుద్ధరణ పనులు త్వరితగతిని పూర్తిచేసేలా గుత్తేదారులకు సూచనలు చేశారు. అయితే పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న నిధులు విడుదలకు తన వంతు కృషి చేస్తానని అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఈ నాళాలను అభివృద్ధి చేయాలని పనులు సత్వరమే పూర్తి చేయకపోతే రాబోయే వర్షాకాలంలో నాళాలు పొంగి ఇళ్ళు నీట మునిగే ప్రమాదం ఉందని. అధికారులు కూడా గుత్తేదారులతో సమన్వయపరచుకుంటూ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అంతేగాని ప్రజలకు ఇబ్బంది



కలిగించొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ,సబియ గౌసుద్దిన్ , మేడ్చల్ జిల్లా మైనార్టీ



అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్.మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్. డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్. ఐలయ్య. అధికారులు పాల్గొన్నారు.

# ఉస్మానియా వర్సిటీలో పాలమూరు నిరుద్యోగ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థుల సమావేశం

## చుక్క రవికుమార్ అధ్యక్షులు, పాలమూరు నిరుద్యోగ ఫోరం

**తెలంగాణ వీణ/ఓయూ:**
ఉద్యోగాలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానంలో మద్దతు
ఇంటికో ఉద్యోగం ఇస్తామని మోసం చేసిన పదేండ్ల కాలం తర్వాత కాంగ్రెస్ పాలన రావడం%ా% కరువు నేల మీద వర్షం కురిసినంత ఉత్సాహాన్ని ఇస్తున్నది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తొలి మూడు నెలల్లోనే 32 వేల ఉద్యోగాలు ఇవ్వడం, మరిన్ని నోటిఫికేషన్లకు రంగం సిద్ధం చేయడం చూసినంక%ా% మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించాము. మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి మా సపోర్టు అందించాలని నిర్ణయించాము. వందకు వందశాతం వంశీచంద్ రెడ్డి విజయానికి కృషి చేస్తాము. ఉస్మానియా యూనివర్శిటీలో, పాలమూరు నిరుద్యోగ ఫోరం అధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత అందరం సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించాము. ఉద్యోగాలిచ్చున్న కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బలపరిస్తే భవిష్యత్ మారుతుందనే భరోసా మాకు ఉన్నది. పైగా, మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానంలో విద్యాధికుడు, విద్యార్థి స్థాయి నుంచి రాజకీయాల్లో ఉంటూ యువత కోసం, భవిత కోసం పోరాడిన నాయకుడుగా నిరూపించుకున్న వంశీచంద్ రెడ్డి మద్దతుగా నిలవడం అంటే మమ్మల్ని మేము



బలపరుచుకున్నట్టే అనే అభిప్రాయం యువత అందరిలోనూ ఉన్నది. ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులుగా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా%ా% విద్యార్థి, యువత అభ్యున్నతి కోసం వంశీచంద్ రెడ్డి ఎంతో కృషి చేశారు. అదే విధంగా లక్ష ఎకరాలకు నీరందించే నారాయణపెట్-కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం ఎంతో కృషి చేశారు. మహబూబ్ నగర్ అభివృద్ధి చెందాలన్నా, పార్లమెంటులో మన గొంతుక వినపడాలన్నా వంశీచంద్ రెడ్డితోనే సాధ్యం. అందుకే మరో ఆలోచన లేకుండా మద్దతివ్వాలన్న నిర్ణయం తీసుకున్నాం.
నిరుద్యోగుల ఆవేదనను, బాధలను అర్థం చేసుకొని ప్రభుత్వం ఏర్పడగానే డిమాండ్లను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు వేసింది. గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, మెగా డీఎస్సీ లాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడం సంతోషదాయకం. భవిష్యత్తులో కూడా యుతకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ బలపడాలి. వంశీచంద్ రెడ్డి లాంటి యువత మనోభావాలు అర్థంచేసుకునే నాయకుడు మాకు కావాలి. గెలవాలి. అందుకే ఈ రాష్ట్రంలో పాలమూరు యువత ఎక్కడున్నా కూడా యువనేత వంశీ చంద్ రెడ్డి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం....
ఈ యొక్క సమావేశంలో రాఘువేంద్ర, ఓంకార్, సుధాకర్, శంకర్, నరేష్, కురుమయ్య, జానకిరామ్, సురేష్, విష్ణువర్ధన్, ప్రవీణ్ రెడ్డి, లింగన్న, జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## రెడ్డి, మున్నూరు కాపు స్మశాన వాటిక పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన కమిటీ సభ్యులు



**తెలంగాణ వీణ / ఉప్పల్**
రెడ్డి మున్నూరు కాపు స్మశాన వాటిక పునర్నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేసిన రెడ్డి మున్నూరు కాపు స్మశాన వాటిక కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుబ్బా నర్సింహారెడ్డి , మేకల మధుసూదన్ రెడ్డి , మేకల హనుమంత్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి, షామీర్పేట్ ధర్మారెడ్డి, గోనె ప్రభాకర్ రెడ్డి, మందముల అంజిరెడ్డి, మేకల కృష్ణారెడ్డి, మేకల వెంకటరెడ్డి, నాయబ్ వెంకటేష్, సుక్క చందర్, ఉల్చ రాజు, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మ దహనం - ఏబీవీపీ జీవన్



**తెలంగాణ వీణ/ఓయూ:** కేరళకు చెందిన రెండవ సంవత్సరం వెటర్నరీ సైన్స్ విద్యార్థి సిద్ధార్థన్ను ఎస్ ఎఫ్ ఐ గూండాలు దారుణంగా కొట్టి చంపడం పశువైద్య విశ్వవిద్యాలయం విద్యార్థులు దిగ్భ్రాంతికి గురిచేయడమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల భద్రత గురించి తీవ్ర ఆందోళనలో విద్యార్థులు. సిద్ధార్థన్ను దారుణంగా హత్య చేసిన ఎస్ఎఫ్ఐ గూండాలను కఠినంగా శిక్షించి సిద్ధార్థ కు న్యాయం చేయాలిని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది.

## మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థిగా శంబిపూర్ రాజు త్వరలో అధికారంగా ప్రకటించనున్న పార్టీ అధిష్టానం



**తెలంగాణ వీణ/దుండిగల్** మల్కాజిగిరి లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ సీనియర్ నేత శంబిపూర్ రాజుని ప్రకటించే అవకాశం ఉంది.బిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీకి విధేయుడుగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కి దగ్గర వాడుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో యువ నాయకుడుగ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా 2023 అసెంబ్లీ ఎన్నికలలో జిల్లాలో అన్ని స్థానాలలో బీఆర్ఎస్ గెలుపులో ప్రధాన పోషించడం గల్లీ నుండి ఢిల్లీ వరకు బీఆర్ఎస్ పార్టీలో అందరితో పరిచయాలు ఉండడం రాజు అన్నా అని పిలవగానే అందుబాటులో ఉండే నాయకుడిగా జిల్లాలో ఐదు అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఉండడం శంబిపూర్ రాజుకి లోకసభ అభ్యర్థిగా కలిసి వచ్చే అవకాశం.

# ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### ముదిరాజ్ మహాసభ సమన్వయ కమిటీ అధ్యక్షులు పదిర జంగయ్య



**తెలంగాణ వీణ/ అచ్చంపేట.** రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముదిరాజ్ మహాసభ అచ్చంపేట తాలూకా సమన్వయ కమిటీ గౌరవ అధ్యక్షులు పదిర జంగయ్య కోరారు . మంగళవారం అచ్చంపేట పట్టణంలోని అంకాలమ్మ దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముదిరాజ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి జంగయ్య పాల్గొని ప్రసంగించారు .ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలంటే ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి స్వయం ఉపాధి కల్పనకు తోడ్పాటు అందించాలని కోరారు. అదేవిధంగా గ్రామాలలో రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు .రాజకీయ ఎదుగుదల ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జాజాల వెంకటయ్య , డాక్టర్ వెంకటయ్య, నేతలు లింగస్వామి ,కేశవులు ,శ్రీను ,నరసింహ, భాస్కర్ ,మోహనయ్య ,వెంకటయ్య ,కృష్ణయ్య, అంతయ్య, సత్యనారాయణ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు



**తెలంగాణవీణ, కీసర** నాగారం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా రాష్ట్ర ఐటి మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీధర్ బాబు రూ.38 లక్షలను మంజూరు చేశారు. ఈ ఆర్డర్ కాపీని మంగళవారం నాగారం మున్సిపల్ కమిషనర్‌కి నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అడిగిన వెంటనే అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబులకు, అందుకు కృషి చేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వచ్చే యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు పాల్గొన్నారు.

## అశోక్ దీక్షకు మద్దతు తెలిపిన ఓయూ జేఏసీ అధ్యక్షుడు డా. ఎల్చల దత్తాత్రేయ.



**తెలంగాణ వీణ/ఓయూ:** నిస్వార్ధంగా నిరుద్యోగుల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడుతున్న అశోక్ కు ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వాందే బాధ్యత.. నిరుద్యోగుల కోసం న్యాయమైన డిమాండ్లైన.. గురుకుల ఉద్యోగాల భర్తీలో రిలింక్ క్రిష్మెంట్ పాటిస్తూ డిసెండింగ్ ఆర్డర్లో ఉద్యోగాలను భర్తీ చేయడం .. డీఎస్సీ భర్తీ కి ముందు టెట్ నిర్వహించాలి,25 వేల ఉపాధ్యాయ కాలిలతో కూడిన నోటిఫికేషన్ ఇవ్వాలి,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఉద్యోగాల ఖాళీలను, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయ ఉద్యోగాల ఖాళీలను పెంచాలి..... గ్రూప్ వన్ ఉద్యోగాలు గ్రూప్-2 ఉద్యోగాలు గ్రూప్ త్రీ ఉద్యోగాలను పెంచి రివైజ్డ్ నోటిఫికేషన్ ఇవ్వాలి అనే ప్రధాన డిమాండ్లపై.. అశోక్ చేస్తున్న ధర్నాకు ఓయూ జే ఏ సి పూర్తి మద్దతుగా ఉంటుందని ఈ సందర్భంగా దత్తాత్రేయ తెలిపారు

## జీతం ఇస్తేనే
# విధులు నిర్వహిస్తాం

### మున్సిపల్ కార్యలయం ముందు పారిశుద్య కార్మికుల ధర్నా



**తెలంగాణ వీణ/అచ్చంపేట,** జీతం ఇస్తేనే విధులు నిర్వహిస్తామని పారిశుద్య కార్మికులు విధులను భహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అచ్చంపేట మున్సిపాలిటీలో కార్మికులకు గత మూడు నెలల నుండి జీతాలు రాకపోవడంతో పూట గడవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం 5 గంటలకు మున్సిపల్? కార్యాలయం వద్దకు చేరుకున్న కార్మికులు జీతాలు చెల్లించే వరకు పనులు చేసేది లేదని ఆందోళనకు దిగారు. 2022 సంవత్సరంలో పెంచిన ఏరియర్స్ రెండు నెలల బకాయిలు సైతం చెల్లించలేదన్నారు. కార్మికులపై వేధింపులను ఆపాలని డిమాండ్? చేశారు. అనంతరం మున్సిపల్? ఛైర్మెన్? నర్సింహ్మా గౌడ్? కార్మికుల తో చెర్చించి త్వరలోనే జీతాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించి విదులలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కృష్ణమ్మ, వెంకటమ్మ, బుగ్గమ్మ ,బాలమ్మ ,ఎల్లమ్మ ,అంజమ్మ ,సుగుణమ్మ ,రవి ,పాండు, భాస్కర్, సాయిలు, కృష్ణ ,ఎల్లయ్య ,గంగయ్య ,లక్ష్మణ్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి పాలాభిషేకం



**తెలంగాణ వీణ / ఉప్పల్** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద మొత్తం లో నిధులు కేటాయించినందుకు ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం లో పాల్గొని ప్రసంగిస్తున్న తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి.

# పండుగలను అందరూ గౌరవించుకోవాలి

### - మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**వరాల వసంతం రంజాన్ మాసం మానవులందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని..మనమంతా పరస్పరం సోదరులమనీ ఒకరి పండుగలు మరొకరు గౌరవిస్తూ కలిసి మెలిసి జీవించాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్



అబ్దుల్ బాసిత్ అన్నారు. మంచిని మానవతా విలువలు పెంచే శిక్షణ గరిపే రంజాన్ మాసానికి స్వాగతం పలుకుతూ మంగళవారం స్థానిక రామవరం సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా కల్మషం లేని మనసులతో అందరూ కలిసి మెలిసి జ్ఞానాన్ని ఆర్జించే దేవాలయాలే పాఠశాలలని మంచి మానవత్వమే అసలు మతం అని అన్నారు. కఠోరమైన ఉపవాసాల ద్వారా ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా అర్థం చేసుకుని సాటి వారికి సహాయం చేసే మానవతా గుణం అవర్చుకునే శిక్షణ ఇచ్చే మాసం రంజాన్ అని అన్నారు.ఉపవాసం పాటించేవారు చెడు చూడరాదని చెడు మాట్లాడకూడదని చెడు వినరాదని చెడు పనులు చేయరాదని జగడాలకు దిగరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నమాజ్, రోజా, హజ్ జకాత్, దానధర్మాలు మనిషిని ఎలా సంస్కరిస్తాయో చక్కగా వివరించారు. ఈ సందర్భంగా చిన్నారి రంజాన్ శుభాలు యావత్ ప్రపంచం మానవ సమాజంలో సుఖసంతోషాలు శాంతి సామరస్యాలు వెల్లివిరిసి యుద్ధాలు మత విద్వేషాలు సమసి పోవాలని ప్రార్థన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు సరస్వతీ, విజయలక్ష్మీ, సల్మా, సినిమా, ప్రీతి, ప్రసన్న, లతీఫా, నుసరత్, షీరీషా, అనితా కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తెలంగాణవీణ, మల్కాజిగిరి** వైఎస్ఆర్సీపీ పద్నాలుగు వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ రామకృష్ణాపురంలో వైఎస్ఆర్సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు , ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో పార్టీ అవిర్భావ దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు చీరల పంపిణీ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. వేడుకల్లో ఆ పార్టీ నాయకులతో పాటు వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు సుంకర రమేష్ , ఎం వెంకట్ రావు , ప్రసాద్ రావు రామలింగారెడ్డి , రాజశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డేనియల్ ,విజయ్ రాజు లు పాల్గొన్నారు

## జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్ రాస్ ని కార్పొరేటర్లతో కలిసి నిధులు మంజూరు చేయాలని కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే



**తెలంగాణ వీణ /ఉప్పల్** మంగళవారం నాడు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్ రాస్ ని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఉప్పల్ నియోజకవర్గంలోని పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని వాటికి అవసరమయ్యే నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. వెంటనే కమిషనర్ స్పందిస్తూ నిధులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు సాయి జెన్ శేఖర్ ,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మేకలు, పశువుల సంత వేలం

### 33.63 వేలు పలికిన సంత





**తెలంగాణ వీణ/అచ్చంపేట,** అచ్చంపేట పట్టణంలో ని పశువుల సంత, తై బజార్ వేలాన్ని మంగళవారం అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన వేలం లో పశువుల సంత కు 8 మంది , తై బజార్ వేలంలో 8 మంది పాల్గొన్నారు. పశువుల సంతను తెలకపల్లికి చెందిన మధుకర్? రెడ్డి 33 లక్షల 63 వేలకు దక్కించుకున్నాడు. తైబజార్? ను 10 లక్షల 50 వేలకు పదర కు చెందిన అంజి యాదవ్? దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ సంతకు వచ్చే వ్యాపారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని కోరారు .సంతలో మున్సిపల్ కార్యాలయం నిర్ణయించిన ధరలు మాత్రమే వసూలు చేయాలని అధిక ధరలు వసూలు చేయరాదని సూచించారు. వేలంలో సంత, తై బజార్లను దక్కించుకున్న వారిని మున్సిపల్ చైర్మన్ సన్మానించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్? , కౌన్సిలర్లు తగరం శ్రీనివాసులు, గౌరీ శంకర్ ,మనోహర్? ప్రసాద్?, అంతి శివ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులతో పర్యటించిన అఖిల్ గౌడ్



**తెలంగాణ వీణ /షాపూర్ నగర్** కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని ఈరోజు 128 చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ లో విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారులతో కలిసి పర్యటించిన ఓరుగంటి అఖిల్ సాయి గౌడ్. గత కొద్ది రోజులుగా ఎన్.ఎల్.బి నగర్ లో ఒక ఫేస్ కరెంటు పోవడం, ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్,నూతన కరెంట్ పోల్స్ ఏర్పాటు ఇతర విద్యుత్ సమస్యలపై డీ.ఈ కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీ.ఈ నరసింహారెడ్డి , ఏ.డి.ఈ బాలకృష్ణ ,ఏ.ఈ ప్రసూన లైన్ మాన్ నవీన్, నరేష్, రాజేశ్వర్ రాచకొండ కుమార్ , తులసి రామ్ , ఉమాశంకర్ ,చందు , రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని బోడుప్పల్ శ్రీనివాస్ నగర్ కాలనీ 30 ఫీట్ల రోడ్డు





**తెలంగాణ వీణ / ఉప్పల్**4 సంవత్సరాలు గడుస్తున్న శ్రీనివాస్ నగర్ కాలనీలో 30 ఫీట్ రోడ్లో మోక్షం కలగని రోడ్డు,నిద్రలో నుంచి మేల్కొనని,పదవుల కోసం ఆర్భాటం తప్ప ప్రజా సమస్యలపై అవగాహన లేని 20వ, డివిజన్ కార్పొరేటర్,మేయర్ ఇంటి పక్కనే ఉన్న నాకేం సంబంధం లేనట్టు పట్టించుకోకపోవడం,ఇప్పటికీ 4 గురు కమిషనర్లకు వినతి పత్రం ఇచ్చిన మోక్షం కానీ రోడ్డులి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వ, డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలో మేయర్ ఇల్లు ఆనుకొని 30 ఫీట్ రోడ్లో గత 3 సంవత్సరాల క్రితం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రోడ్డు మధ్యలో నుంచి తొవ్వడం జరిగినది. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ రోడ్డు మరమ్మతులు చేయకపోవడం కాక అటు వైపు చూసిన పాపాన పోలేదు. మేయర్ గాని స్థానిక 20 వ, డివిజన్ కార్పొరేటర్ గాని ఇప్పటివరకు సమస్యను పరిష్కరించడంలో విఫ్లమయ్యారు. ఇప్పటికీ నలుగురు కమిషనర్లకు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోవడం లేదు. ఇది మన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి ఎంతగా జరుగుతుందో బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలు తెలుకోవాల్సిందిగా కోరుతున్నమని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రక్ష కిషన్ అన్నారు,

## అఖిల్ భారత అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కేకేసీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**తెలంగాణ వీణ కుత్బుల్లాపూర్ :** హల్ కాలనీ సిటీ పాలస్ ఫంక్షన్ లో కేకేసీ కాంగ్రెస్ పార్టీ అంతర్జాతీయ అసంగీత మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.దీనికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవం మరియు మహాశివరాత్రి ఒకే రోజు కావడం చాలా అదృష్టమని కానీ మహాశివరాత్రి వల్ల అట్టి మహిళా దినోత్సవ వేడుకలు ఈరోజు 130 డివిజన్ సూరారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రపంచంలో నారీ శక్తి ముందు ఏ శక్తి అయినా దిగదుడుపే.కొలన్ హనుమంత్ రెడ్డి కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు,అనంతరం మహిళలకు వారి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు.కొలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే అనుకున్న విధంగా అన్ని గ్యారెంటీలను అమలు చేస్తున్నామని మరియు పేద ప్రజలకు అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేస్తామని తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని మరియు వారి ప్రభుత్వం కేవలం వారి వారి ఆస్తులను పెంచుకోవడానికి మరియు కుటుంబ పరిపాలన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ కేకేసీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతిదినిది మరి కంటి భవాని రెడ్డి, %ఎన్ఎష% వైస్ చైర్మన్ సూరారపు కృష్ణ వేణి,నాయకులు, సంపత్ రెడ్డి,నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

